# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

శనివారం | 20 ఏప్రిల్, 2024 | పేజీలు : 05


## రూ.7 లక్షల కోట్ల అప్పు పాపం బిఆర్ఎస్‌దే



మెయిన్‌లో...

# ఇవిఎంలు, వివి ప్యాట్స్‌ను అప్రమత్తంగా తరలించాలి



జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:** ఫస్ట్ ర్యాండమైజేషన్‌లో భాగంగా కేటాయించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఆయా నియోజకవర్గాల్లోని స్ట్రాంగ్ రూంలకు అధికారులు అప్రమత్తంగా తరలించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం కరీంనగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సంధర్భంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల తరలింపు ప్రక్రియను పరిశీలించారు. ఆయా రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పకడ్బందీగా వెరిఫై చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూసుకోవాలని, అప్రమత్తంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. తగిన భద్రత మధ్య స్ట్రాంగ్ రూంలకు తరలించాలని తెలిపారు. పలు వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేష్ బాబు, ఆయా రాజకీయ పార్టీల నేతలు సత్యనేని శ్రీనివాస్, మడుపు మోహన్, కళ్యాడపు ఆగయ్య, బర్కత్ అలీ, మిల్కూరి వాసుదేవ రెడ్డి, తహసీల్దార్లు, సిబ్బంది తదితరులున్నారు.

**ధాన్యం కొనుగోళ్లకు ప్రత్యేకాధికారుల నియామకం – కలెక్టర్**

ధాన్యం కొనుగోళ్ల సజావుగా సాగేలా కొంత మంది జిల్లా అధికారులను రెండు, మూడు మండలాలకు ప్రత్యేక అధికారులుగా నియమించారు. జిల్లా మార్కెటింగ్ అధికారిని చొప్పదండి, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి మండలాలకు ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ మేరకు నగునూరు, కొలిమికుంట, గుమ్లాపూర్, భూపాలపట్నం, వెదురుగుట్టలో పిఏసిఎస్, ఐకెపి, డిసిఎంఎస్ వారి ఆద్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తీవ్రమైన ఎండలు ఉన్నందున ప్రతి సెంటర్‌లో మంచినీళ్ల , ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని, ఉదయం పదకొండు గంటలలోపే తూకాలు పూర్తి చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తరువాతే మళ్లీ ప్రారంభించాలని ఆదేశించారు. ప్రతి సెంటర్‌కు పాడీ క్లీనర్లు ఏర్పాటు చేశామని, రైతులు ధాన్యాన్ని తప్పనిసరిగా వీటి ద్వారా శుభ్రం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో తగినన్ని టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయా లేదా పరిశీలించారు. తూకంలో కోత లేకుండా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత సెంటర్ ఇంచార్జిలదేనని తెలిపారు. రైస్ మిల్లర్లు ఎవరైనా ధాన్యాన్ని దింపుకోవడంలో ఇబ్బందులకు గురి చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపిఎం నర్మదా పాల్గొన్నారు. అనంతరం మార్కెటింగ్ అధికారి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. మొక్కజొన్న, పప్పు ధాన్యాలు, ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. ప్రైవేట్ వ్యాపారస్తులు ధాన్యం కొనుగోళ్లలో రైతులను నష్టపరచకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్యదర్శిని ఆదేశించారు.





## నియోజకవర్గ ప్రజలకు
# 24 గంటలు అందుబాటులో ఉంటా

**ప్రజాపక్షం/చొప్పదండి:** చొప్పదండి నియోజకవర్గ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలే పరిష్కారంగా పనిచేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని శాసనసభ నియోజకవర్గ కార్యాలయంలో ఏకాదశి పర్వదినం సంధర్భంగా ఎమ్మెల్యే సత్యం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సతీసమేతంగా పూజాది కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అడుగు పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరికి ఏ సమస్య వచ్చినా మధ్యవర్తిత్వం లేకుండా కార్యాలయానికి వచ్చి నేరుగా తననే సంప్రదించాలని, వాటి పరిష్కార మార్గాల కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలోని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పర్సన్ గుర్రం నీరజ, భూం రెడ్డి, కౌన్సిలర్ పెరమాండ్ల మానస గంగయ్య, కొట్టె అశోక్, రామడుగు ఎంపిపి జువ్వాజి హరీష్, చొప్పదండి వైస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు, మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్, సీనియర్ నాయకులు నిజానపురం చందు, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్తూరు మహేష్, నాయకులు కనుమల్ల రాజశేఖర్, కోలపురి శ్రీకాంత్, తోడేటి విద్యాసాగర్, అఖిల్,శ్రీనివాస్, స్వరూప తదితరులున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు బాదావార్ వివేకానంద అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదిలాబాద్ ,నిర్మల్, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ,ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో(ఎఫ్.ఎస్ టీ) స్క్వాడ్ టీంలు,వీడియో వివింగ్ టీంలు (వీవీటీ), స్టాటిస్టిక్స్ సర్వేలైన్స్ టీంలు(ఎస్.ఎస్.టీ) సమర్ధవంతంగా నిర్వహించాలని వివరాలు, స్వాధీనం చేసుకున్న నగదు, మధ్యం, ఇతర వస్తువులకు సంబందించిన వివరాలను జిల్లాల వారీగా సమీక్షించారు. అన్నిరకాల రిపోర్టులను సమయానికి పంపాలని తెలిపారు. రోజు వారీ రిపోర్టులు తయారు చేయాలని ఆదేశించారు.అనంతరం కలెక్టరేట్ లోని వీడియో సమావేశ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ జిల్లాలోని మూడ అసెంబ్లీ నియోజకవర్గాల పరధిలో అన్ని రకాల టీమ్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి వరకు 16,089 లీటర్ల మద్యాన్ని పట్టుకున్నమని,తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఈ డీ.ఎం.నదీం, ఎన్నికల సూపరిండెంట్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆర్‌జియూకెటిలో విద్యార్థి మార్గదర్శక కార్యక్రమం..



**ప్రజాపక్షం/బాసరః** ఆర్జీయూకేటీ బాసరలో స్టూడెంట్ మెంటరింగ్ ప్రోగ్రాంలో భాగంగా వివిధ అకడమిక్ యాక్టివిటీస్ ద్వారా విద్యార్థులను ఎలా మెంటరింగ్ చేయాలనే దానిపై ఈ కార్యక్రమం ప్రధానంగా దృష్టి సారించింది.కార్యక్రమాన్ని వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వెంకటరమణ ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని,మార్గదర్శకత్వాన్ని మెరుగుపరచడానికి కార్యక్రమం రూపకల్పన చేశామని తెలిపారు.అలాగే ప్రతి అధ్యాపకుడికి విద్యార్థులకు నిరంతర మద్దతు, మార్గదర్శకత్వం కోసం విద్యార్థులను కేటాయిస్తామని పేర్కొన్నారు.అనంతరం తిరుమల రెడ్డి కార్పొరేట్ ట్రైనర్ సుదీర్ఘ సెషన్స్‌లను విద్యార్థుల ప్రవర్తన,వాటి పర్యవసానాలపై వెలుగులోకి తెచ్చారు.శిక్షకుడు,విద్యార్థుల్లో గుర్తించబడిన అనుచిత ప్రవర్తనలపై స్పందించే తీరును వివరించారు.విద్యార్థులను తీర్చిదిద్దడంతో విద్యార్థుల మార్గదర్శకత్వం ,కౌన్సెలింగ్ కార్యక్రమం విశ్వవిద్యాలయం యొక్క అభ్యసనంలో ఒకటని పేర్కొన్నారు.విశ్వవిద్యాలయం అధ్యాపకులకు మార్గదర్శక కార్యకలాపంతో.పాటు తరగతి గదిలో బోధన సాగించే విధానాన్ని తెలిపారు. విశ్వవిద్యాలయంలో చేరిన విద్యార్థులకు మార్గదర్శకత్వం ద్వారా అకడమిక్ ఎక్సలెన్స్,ఆదర్శవంతమైన కెరీర్ మార్గాలకు సూచించాలని పేర్కొన్నారు.ప్రతి అధ్యాపకుడికి నిర్దిష్ట సంఖ్యలో విద్యార్థులను మార్గనిర్దేశం చేసేందుకు కేటాయిస్తారు.తక్కువ హాజరు,అకడమిక్ పనితీరు ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.విద్యార్థులు తమ వ్యక్తిగత సమస్యలను,అనుభవాలను పంచుకునేందుకు అవకాశం కల్పిస్తారు.మార్గదర్శకత్వం అనేది ఒకేసారి చేసే కార్యకలాపం కాదు, బదులుగా ఇది అవసరం ఆధారంగా నిర్వహించబడుతుంది. కార్యక్రమం అనంతరం వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వెంకటరమణ ఉపన్యాసకుడు తిరుమల్ రెడ్డిని చిరు సత్కారంతో అభినందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మహేష్,కార్యక్రమ కోఆర్డినేటర్ అసోసియేట్ డిన్స్ డాక్టర్ చంద్రశేఖర్,అధ్యాపకులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ తరపున నామినేషన్ దాఖలు



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః** కరీంనగర్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బండి సంజయ్ తరపున ఆ పార్టీ నాయకుడు బండ రమణారెడ్డి శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతికి ఒక సెట్ నామినేషన్ పత్రాలను అందజేశారు. కలెక్టర్ ఛాంబర్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆయన అందించారు. రమణారెడ్డి వెంటన మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు ప్రతాప రామకృష్ణ, డి.శంకర్ పాల్గొన్నారు. పోలీసు అధికారులు మూడంచెల భద్రత వ్యవస్థను కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు. టౌన్ ఏసిపి నరేందర్ నేతృత్వంలో బందోబస్తు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేష్‌బాబుతో పాటు అధికారులున్నారు.

# సమ్మర్ క్రీడా కోచింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం /ఆసిఫాబాద్ :** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు మే 31వ తేదీ వరకు కొమురం భీం జిల్లాలో సమ్మర్ కోచింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని డివైఎస్‌ఒ రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా శిభిరాల కోసం సీనియర్ క్రీడాకారుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల సీనియర్ క్రీడాకారులు, పి.డి., పి.ఇ.టిలు ఈనెల 25లోపు డివైఎస్‌ఒ కార్యాలయంలో అప్లికేషన్లను క్రీడా సర్టిఫికెట్లతో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు సెల్ నం.80080 90626 సంప్రదించాలని తెలిపారు.

# ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక



**ప్రజాపక్షం / హుజురాబాద్ :** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ సమక్షంలో, టిపిసిసి ఎస్సి సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలోని 12, 24వ వార్డులకు చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి నియోజకవర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గునిగంటి శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, సందమల్ల రాజమొగిలి, జుపాక నర్సింగం, ముక్క రమేష్, ముక్క రఘుపతి, ముక్క మధు, గునిగంటి అశోక్, పిట్టల రవి, పిట్టల సమ్మయ్య, సందమల్ల సంపత్, బంటు రాజమల్లు, ముక్క ఐలయ్య, కాతం లక్ష్మి, సందమల్ల రాణి, బంటు సరోజన, ముక్క సబిత, సందమల్ల సుజాత, గునిగంటి లలితతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సందమల్ల నరేష్, బత్తిని రవీందర్, కిరణ్ రెడ్డి, సందమల్ల బాబు, దుబాసి బాబు తదితరులు ఉన్నారు.

# పూర్వ విద్యార్థుల సహాయం..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** బాల్యమిత్రుడి కుమార్తె వివాహానికి పూర్వ విద్యార్థులు ఆర్థికసహాయం నిత్యావసర సరుకులు 8889 బ్యాచ్ తమ ఉదార స్వభావాన్ని చాటుకున్నారు.శుక్రవారం నారయణపూర్‌కు చెందిన పంతంగి శ్రీనివాస్ గత నాలుగేళ్లుగా పక్షవాతంతో భాదపడుతున్నాడు.విషయం తెలుసుకున్న మిత్రబృందం యాభైవేలు.నిత్యావసర సరుకులు అందించారు.తనకూతురు వివాహం పుస్తెమట్టెలు కూడా అందించారు.కార్యక్రమంలో మిత్రులు గిరిధర్‌రెడ్డి,బాలయ్య తదీతరులున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** అగ్ని ప్రమాదంలో నష్టపోయిన గేడం లక్ష్మ ణ్ కుటుంబాన్ని బిజెపి సీనియర్ నాయకుడు, జడ్‌పిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు అరిగెల నాగేశ్వరావు పరామర్శించారు. శుక్రవారం మండలంలోని కౌటగూడా గ్రామంలో గత రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబ సభ్యులను కలిసి తన వంతుగా ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిప్రమాదంలో నష్టపోయిన గేడం లక్ష్మ ణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ లక్ష్మ ణ్, మాజీ ఉపసర్పంచ్ సురేష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ -2024 పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం :** తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ 2024ను ఈ నెల 24,25,26వ తేదీలలో నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు పెంచాల శ్రీధర్ అన్నారు. శుక్రవారం సాధన ఎక్సలెన్సియ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫస్ట్ తెలంగాణ హ్యాండ్ బాల్ ప్రీమియర్ లీగ్ 2024 పోస్టర్లని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసక్తి గల క్రీడాకారులు హ్యాండ్ బాల్ టీల్లో పాల్గొనాలని, క్రీడాకారులు తమ పేర్లను నిర్ణీత సమయంలో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీనివాస్, కోశాధికారి వెంకటేష్, అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ మారయ్య, లక్ష్యసాధన కబడ్డీ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ కార్తీక్, శివాజీ, సైనిక్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ శీలం సాయికుమార్, హ్యాండ్ బాల్ కోచ్ గడ్డం సాయికుమార్, హ్యాండ్ బాల్ అసోసియేషన్ సభ్యులు సిరంగి శ్రీధర్, రాంపురం నరేష్, మాడుగుల శ్రావణ్, పున్నం, సుభాష్ హ్యాండ్ బాల్ సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జెడ్పి సిఈవో



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నంః** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జెడ్పి సిఈవో రఘువరన్ శుక్రవారం సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు త్రాగునీరు, వసతి షెడ్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న వరి ధాన్యాన్ని మాత్రమే మిల్లులకు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీపిక, ఏఈవో నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి



**ప్రజాపక్షం/పెంచికల్ పేట్ః** కాంగ్రెస్ పార్టీ నాయకురాలు రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ కోనేరు కోనప్ప పై సిర్పూర్ శాసనసభ్యులు బిజెపి ఎంఎల్‌ఎ పాల్వాయి హరీష్ బాబు అసత్య ఆరోపణలు చేయడం సమంజసం కాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బోయిరె బండన్న, నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిర్పూర్ ఎంఎల్‌ఎ పాల్వాయి హరీష్ బాబు తాను ఎంఎల్‌ఎగా గెలవగానే కొండపల్లి గ్రామ రైతులకు పోడు సమస్య లేకుండా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది, కానీ ఇచ్చిన హామీపై ఇప్పటివరకు మాట్లాడడం లేదని విమర్శించారు. నియోజకవర్గం ఎవరి ద్వారా అభివృద్ధి చెందింది అనేది ప్రజలు గమనిస్తున్నారని, అసత్య ఆరోపణలు చేసిన ఎంఎల్‌ఎపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఆరోపణలు నిర్ధారించని పక్షంలో బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంజీవ్ శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు సాజీద్ నాయకులు ఎలకరి లచ్చన్న, చౌదరి తిరుపతి, సముద్రాల రాజన్న చౌదరి, బండన్న, శ్రీనివాస్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల భాదతో ఉరివేసుకుని ఆత్మహత్య



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామానికి చెందిన నెట్టెట్ల మల్లయ్య ఉరివేసుకుని బలవన్మరనానికి పాల్పడ్డాడు.గురువారం రాత్రి ఇంట్లో నుండి వెళ్లి తీవ్ర మనస్థాపం చెంది గ్రామ శివారు వద్ద చెట్టుకు ఉరివెసుకున్న ఉదంతం నెలకొంది.కుటుంభసభ్యులు బోరున విలపించారు.విషయం తెలుకున్న పోలీసులు వివరాలు తెలుసుకుని పోలీసులు వివరాలు సేకరించి కేసును నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ట్రాఫిక్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు..



**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** వాహనదారులు ట్రాఫిక్‌ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని రాజన్నసిరిసిల్లా జిల్లా ట్రాఫిక్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ బి.లక్ష్మ ణ్ తెలిపారు. ఎల్లారెడ్డిపేట మండలంలో భారిగా వాహనాలు తనిఖీలు చేసి సరియైన పత్రాలు లేనివారికి జరిమానాలు విధించారు.వాహన పత్రాలు లేనిదే రోడ్లపై నడుపవద్దని తీవ్రంగా హెచ్చరించారు.సరియైన ధృవీకరణ పత్రాలు లేనిచో భారిగా జరిమానాలు తప్పవన్నారు.మరికొన్ని వాహనాలను పోలీసుస్టేషన్ లో ఉంచారు.

# కాంగ్రెస్‌లో పలువురి చేరిక



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు సమక్షంలో ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామ ముదిరాజ్, మత్స్యకారుల సొసైటీ సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జువ్వాడి నర్సింగరావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : మే 18 లోపు అర్హత పరీక్ష లేకుండా శ్రీమతి దుర్గాబాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళ టెక్నికల్ శిక్షణా సంస్థలో పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులో ప్రవేశం కొరకు అనాథ, నిరుపేద బాలికలు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణా సంస్థ, హైదరాబాద్ నందు పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులకు 20242025 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతి పూర్తి చేసినటువంటి తల్లిదండ్రులు కోల్పోయిన (అనాథ) బాలికలు, తల్లి గానీ, తండ్రి కోల్పోయిన బాలికలు (పాక్షిక అనాథ), నిరుపేద బాలికలకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని, 3 సంవత్సరాల పాటు డిప్లొమా ఇన్ సివిల్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ కంప్యూటర్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఎంపికైన బాలికలకు ఉచిత విద్య, వసతి కల్పించనున్నట్లు తెలిపారు.ఆసక్తి, అర్హత గల బాలికలు కుల, ఆదాయ (అనాథ బాలికలకు అవసరం లేదు ), మరణ ధృవీకరణ పత్రములు (అనాథ బాలికలకు మాత్రమే) బోనఫైడ్, స్టడీ సర్టిఫికేట్, 2 పాస్పోర్ట్ సైజు ఫొటోలతో దరఖాస్తు ఫారంనకు సంబంధిత ధృవపత్రాలను జతచేసి పెద్దపల్లి పట్టణం నందు శ్రీనివాస థియేటర్ ఎదురుగా గల బాల రక్షా భవన్ కార్యాలయంలో మే 18వ తేదిలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఇతర వివరాలకు 9032427241 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ : ఎన్నికల సందేహాల నివృత్తికి, ఫిర్యాదులు నమోదు చేయడానికి 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో 02పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని 025 పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సందేహాల నివృత్తి కొరకు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులు నమోదు చేయడానికి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతిరోజు 24 గంటల పాటు అందుబాటులో ఉంటుందని, ఎన్నికల నిర్వహణ పట్ల సందేహాలు, ఫిర్యాదుల నమోదుకు కంట్రోల్ రూమ్ నెంబర్ 9398993638 నందు సంప్రదించాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హోంగార్డుపై కేసు నమోదు

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్: షమీ ఉల్లాఖాన్ షకీల్ హోమ్ గార్డ్ కొన్ని రోజుల క్రితం నిర్మల్ పట్టణ పోలీస్ స్టేషన్లో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తు ఉండేవాడు. ఆ సమయంలో పట్టణంలోని పలుపురితో పరిచయాలు పెంచుకుని తక్కువ ధరకు భవన నిర్మాణానికి సంబందించిన సామగ్రి అయిన సిమెంట్,ఇసుక,ఇటుక,స్టీల్,ఇతర సామానులు ఇప్పిస్తానని నమ్మించి నిర్మల్ పట్టణానికి చెందిన పలువురు వద్ద నుండి పలు మార్లు ఫోన్ పే,నగదు రూపంలో కొన్ని లక్షల రూపాయలు తీసుకుని సిమెంట్, ఇటుక, ఇసుక, ఇనుము రాడ్లు ఇస్తానని ఒప్పుకున్న సామాగ్రి ఇవ్వకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. అడిగితే మీరు ఏమైనా చేసుకోండి అన్ని బెదిరింపులకు పాల్పడినాడు.ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.కావున బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాము ఇట్టి వ్యక్తి పై కఠిన చర్యలు తీసుకోనబడును అని పోలీసులు తెలిపారు.

## కలెక్టర్ కార్యాలయంలో కమాన్పూర్ తాహసిల్దార్ జన్మదిన వేడుకలు

ప్రజాపక్షం/రామగిరి : పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమాన్పూర్ తాసిల్దార్ హరిపుద్దీన్ జన్మదిన వేడుకలుశుక్రవారంనిర్వహించారు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో తాసిల్దార్ హరిపుద్దీన్ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా తాసిల్దార్ కు కలెక్టర్ కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యాం ప్రసాద్ లాల్,అరుణ శ్రీ, తదితరులు ఉన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన,అక్షరాభ్యాసం



ప్రజాపక్షం/ముత్తారం: పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ఓడేడు, కేషనపల్లి, సర్వారం గ్రామాల్లోని అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, అన్న ప్రసన్న, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా మంథని సిడిపిఓ స్వరూప,అంగన్వాడి సూపర్వైజర్ శారద పాల్గొని పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ స్వరూప మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్నారులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం ఇమిడి ఉన్నదని ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, మునగ, బీట్రూట్, రక్తహీనత సహినంగా ఉన్నవారు తీసుకుంటే అభివృద్ధి చెంది ఆరోగ్యంగా ఉంటారని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు, పిల్లలకు తెలపడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద మాట్లాడుతూ ప్రతి రోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి లబ్దిదారులు బాలామృతం, కోడిగుడ్డు, తీసుకొని అర్హులైన వారందరూ అంగన్వాడి సెంటర్ లోనే భోజనం చేయాలని సూచించారు. కాగా అంగన్వాడి సెంటర్ లోని పలు రికార్డులను ఆడిట్ అధికారులు తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప,ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద, ఆడిట్ అధికారులు, అంగన్వాడి టీచర్లు మధుమతి, రాజమ్మ, సుజాత, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,పిల్లలు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం



ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి : జిల్లాలోని ఇల్లంతకుంట మండలం, పెద్ద లింగాపూర్ గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల నాల్గవ సంవత్సరం విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యొక్క ప్రారంభోత్సవ వేడుకలు రైతు వేదికలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిఓ ఎం.సురేష్ రెడ్డి మాట్లాడుతూ, ఈ సేవ పథకంలో భాగంగా ప్రతి ఒక్క విద్యార్థి తమ వంతు సేవా ఈ గ్రామానికి అందించాలని తెలిపారు. తరువాత కళాశాల అసోసియేట్ డీన్ ఇన్చార్జ్ డాక్టర్ రజియా సుల్తానా మాట్లాడుతూ, ఈ ప్రత్యేక శిబిరం ఏడు రోజులపాటు పెద్ద లింగాపూర్ గ్రామంలో నిర్వహిస్తారని, ఇందులో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు. ఈ గ్రామీణ సేవా పథకంలో ఎంపిఓ ఎం.సురేష్, ఎంపీడీఓ బి.శ్రీనివాస్ మూర్తి, కరీంనగర్ DAATTC కోఆర్డినేటర్ డాక్టర్ మదన్మోహన్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రంజిత్, అసోసియేట్ డీన్ ఇంచార్జ్ డాక్టర్ రజియా సుల్తానా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ టి.అరుణ్ బాబు,శ్రీమతి కె.భవ్యశ్రీ, విద్యార్థులు రైతులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులు, సూచనల, కోసం ఎన్నికల వ్యయ పరిశీలకులను సంప్రదించండి



ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధి: కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల వ్యయ ఫిర్యాదులు, సూచనలు, సలహాల కోసం ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల అభ్యర్థులు ఎన్నికల వ్యయ పరిశీలకులను సంప్రదించవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండ్య మొబైల్ నెంబర్ 9032659531 కు ఎన్నికల వ్యయం సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు పరిశీలకులు జిల్లాలోనే ఉండి ఎన్నికల వ్యయానికి సంబంధించిన అన్ని అంశాలను పరిశీలిస్తారని తెలిపారు. ఏదైనా ఫిర్యాదులు ఉంటే ఆయన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ చాంబర్లో కలెక్టర్ పమేలా సత్పతిని ఎన్నికల వ్యయ పరిశీలకులు అశ్విన్ కుమార్ పాండ్యా శుక్రవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై జిల్లా కలెక్టర్తో చర్చించారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాపక్షం/కొత్తపల్లి: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామం శాంతినగర్లో చోటు చేసుకుంది. కొత్తపెల్లి ఎస్ఐ సాంబమూర్తి తెలిపిన వివరాల ప్రకారం శాంతినగర్కు చెందిన రాకు విశాల్ (19) తన దీక్షకు వాహనంలో పెట్రోల్ పోయించుకునేందుకు కమాన్పూర్ వెళ్లి పెట్రోల్ పోయించుకుని తిరిగి వస్తుండగా శాంతినగర్ బస్టాఫ్ వద్ద కరీంనగర్ నుంచి వేములవాడ వైపు వెళ్తున్న టిఎస్02 ఎఫ్ఎల్ 1738 నెంబర్ గల యమహా ఆర్ఎక్స్ ద్విచక్ర వాహనం ఢీకొట్టగా విశాల్కు తీవ్రమైన గాయాలు కాగా స్థానికులు గమనించి 108లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి విశాల్ మృతి చెందారు. తల్లి కవిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ సీజ్



ప్రజాపక్షం/వేములవాడ: వేములవాడ మండలం అనుపురం ముంపు గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు రూరల్ తాసిల్దార్ సుజాత తెలిపారు. ఎవరైనా అక్రమంగా అనుమతులు లేకుండా ఇసుక మట్టిని తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## వేములవాడ పట్టణంలో నగదు పట్టివేత



ప్రజాపక్షం/వేములవాడ: వేములవాడ పట్టణంలో 5 లక్షల 67 వేల రూపాయల నగదును ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. పట్టణంలో సాధారణంగా తనిఖీలు చేస్తుండగా ఓ వ్యక్తి వద్ద ఎలాంటి పత్రాలు లేని నగదు ను పట్టుకొని సీజ్ చేసినట్లు అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు. ప్రజలు ఎన్నికలు అయ్యేంత వరకు 50 వేలా కంటే ఎక్కువగా నగదును తీసుకెళ్లరాదని, ఒక వేళ వెళితే తప్పని సరిగా రసీదులు ఉండాలనీ తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సుగుణ నామినేషన్



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ : ఆదిలాబాద్ లో శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ మెదటి సెట్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన నిర్మల్ డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు,ఆత్రం సుగుణ నామినేషన్ వేయడానికి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదిలాబాద్,ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి,బోథ్ ఇంచార్జీ ఆడె గజేందర్,ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జి శ్యామనాయక్ కాంగ్రెస్ నాయకులు ఆదిలాబాద్ చేరుకున్నారు.డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు తో పాటు ఈటల శ్రీనివాస్,కొట్టె శేఖర్,గాజుల రవి కుమార్,కొంతం గణేష్ ఉన్నారు.

## నగదు పట్టివేత



ప్రజాపక్షం/ధర్మపురి : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ధర్మపురి మండలం రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన బార్డర్ చెక్పోస్టు వద్ద శుక్రవారం తనిఖీలు జరపగా సరైన ధృవపత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు లక్షల రూ.లను స్వాధీనం చేసుకున్నట్లు ధర్మపురి ఎస్ఐ ఉదయ్ కుమార్ తెలిపారు. రాయపట్నం వద్ద నున్న అంతర్జిల్లా పోలీస్ చెక్పోస్టు వద్ద జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ ఆధ్వర్యంలో ధర్మపురి సిఐ రాం నర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్ కుమార్, సిబ్బందితో వాహన తనిఖీలు జరపగా సరైన ధృవపత్రాలు లేకుండా ఒక వ్యక్తి రూ.లు 2లక్షల నగదు తరలిస్తుండగా సీజ్ చేసి సంబంధిత అధికారులకు అప్పగించినట్లు ఎస్సై ఉదయ్ కుమార్ పేర్కొన్నారు.

## మరణానంతరం నేత్రదానం



ప్రజాపక్షం/చొప్పదండి: చొప్పదండి పట్టణానికి చెందిన గుండేటి లక్ష్మి (73) అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు భర్త గుండేటి పోశయ్య, కుమారులు అంజయ్య, రాజ్కుమార్లు లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండికి సమాచారం అందించి నేత్రదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వారు కుటుంబ సభ్యుల కోరిక మేరకు గుండేటి లక్ష్మి నేత్రాలను ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ టెక్నీషియన్ గాజుల సతీష్ ద్వారా సేకరించి హైదరాబాదులోని ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్కు తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ భౌతికంగా మరణించిన వారి నేత్రాలు సజీవంగా ఉంటాయన్నారు. నేత్రదాత గుండేటి లక్ష్మి కి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి రాజేష్ పవర్, నాగరాజు, చిన్న పాల్గొన్నారు.

# ఉపాధి హామీ మహిళా కూలీలకు తీవ్ర గాయాలు





**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో శుక్రవారం ఉదయం పెద్దమ్మ కుంట చెరువులో 163 మంది ఉపాధి హామీ కూలీలు పూడికతీత పనులు చేస్తున్న క్రమంలో కట్టపై ఉన్న ఒక బండరాయి కొంత మట్టి కిందికి జారింది. సమీపంలో పనిచేయుచున్న ముగ్గురు కూలీలపై కొన్ని మట్టి పేల్లలు పడడం జరిగింది .ఈ ప్రమాదంలో ఆవునూరి తార, కల్వల లింగమ్మ , బుర్ర స్వరూప అనే ముగ్గురు గాయపడడం జరిగింది. వారిని సుల్తానాబాద్ హాస్పిటల్లో డాక్టర్ పరీక్షించిన అనంతరం కరీంనగర్ తీసుకువెళ్లడం జరిగింది.కరీంనగర్లో ముగ్గురికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో ఇద్దరికి ఎలాంటి ఫ్రాక్చర్స్ లేవని డాక్టర్ నిర్ధారించి అవసరమైన చికిత్స చేసి కల్వల లింగమ్మ , ఆవునూరి తారల లను డిస్చార్జ్ చేయడం జరిగిందని,బుర్ర స్వరూప కి నడుము వెనుక భాగం వద్ద కొంత డిస్లోకేట్ జరిగింది అని, సిటీ స్కాన్ చేసిన తదుపరి అవసరమైన చికిత్స చేస్తామని ఎలాంటి ఇబ్బంది ఉండదు అని డాక్టర్ తెలిపారని దివ్యదర్శనరావు తెలిపారు. తీవ్ర గాయాలకు గురైన మహిళలను ఆసుపత్రిలో కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రావు తోపాటు పలువురు పరామర్శించారు.

## పూసాలలో బొడ్రాయి, భూలక్ష్మి ,మహాలక్ష్మి,దేవతల హోమం, విగ్రహాల ప్రతిష్టాపన



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాలలోబొడ్రాయి,మహాలక్ష్మి ,భూలక్ష్మి , దేవతల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు, వేద పండితులు ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలచే హోమములు నిర్వహించి విగ్రహ ప్రతిష్టాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటి ఆడపడుచులు మంగళ హారతులతో వచ్చి బొడ్రాయి మహాలక్ష్మి భూలక్ష్మి, విగ్రహాలకు జలాభిషేకం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో గుర్రాల మల్లేశం,కోట రంగారెడ్డి పురం ప్రేమ్చందర్రావు, బుర్ర మౌనిక శ్రీనివాస్ గౌడ్, వేగోళం అబ్బయ్య గౌడ్, వలస నీలయ్య, పధ్నాలుగవ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్, పురం రమణ, మహిళలు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉపాధిహామీలో కూలీల సంఖ్య పెంచాలి డిఆర్డిఓ




**ప్రజాపక్షం/రామగిరిః** మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచవలసిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్ల పై ఉందని డిఆర్డిఓ రవీందర్ అన్నారు. శుక్రవారం కమాన్పూర్ మండల పరిషత్ కార్యాలయంలో మంతిని, ముత్తారం, కమాన్పూర్ మండలాల సంబంధించిన ఉపాధి హామీమరియు క్షేత్ర సహాయకుల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓరవీందర్ మాట్లాడుతూ వేసవికాలం అయినందువల్ల పని స్థలాలలో కూలీలకు త్రాగునీటితోపాటు నీడ సౌకర్యం కల్పించాలని సూచించారు.ముఖ్యంగాఈ సమావేశం లో అధిక సంఖ్యలోకూలీలకుపనికల్పించుట,యావరేజ్ వేజ్, నర్సరీల నిర్వహణ విషయాలు చర్చించటం జరిగింది.ఈ సమావేశం లో ఏపిడి లు సత్యనారాయణ, కుమార్ , హెచ్ ఆర్ మేనజెర్ రమేష్ , అంబుడ్స్ మాన్ శెరత్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ , మూడు మండలాల ఏపిఒలు జేఈ, టిఎ, సీఓ లు మరియు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించాలి



**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని రాజశ్రీ గార్డెన్లో శనివారం జరగబోయే పార్లమెంట్ సన్నాహక స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కోనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా పిలుపునిచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫిరోజ్ పాషా మాట్లాడుతూ ఇట్టి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించే ఏ అభ్యర్థినైనా, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించానలి ఆయన కోరారు. జరిగిన శాసన సభ ఎన్నికల మాదిరిగానే కోనరావుపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ సాధించే దిశగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన కోరారు. కరీంనగర్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరవేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి కచ్చకాయల ఎల్లయ్య, బైరగోని నందు గౌడ్, గొట్టె రుక్మిణి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోర్ర రవీందర్ రావు, రాస రవీందర్ రెడ్డి, పెంతలశ్రీనివాస్, మల్యాల మనోజ్, దేవరకొండ చారి, వంగపల్లి శోభన్, మందాల లింగయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణను అధిక మెజారిటీతో గెలిపించాలి



**ప్రజాపక్షం/రామగిరి :** పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అధిక మెజారిటీతో గెలిపించాలని రామగుండం ఆర్జీ త్రీఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు కోట రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సెంటనరి కాలనీఐఎన్టియుసి ఆఫీస్ ప్రెస్ మీట్ లో కోట రవీందర్ రెడ్డి మాటలాడుతు సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్టియుసి అధికారంలోకి వచ్చినప్పటి నుండి మన సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ సింగరేణి లో కొత్తగా ఉద్యోగాలు ఇప్పించడం కొరకు కొత్త బావులు తీసుకురావడం మరియు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం, కార్మికుల పిల్లలు డిపెండెంట్ ఉద్యోగం పై వచ్చే వారికి 35 సంవత్సరాల 40 సంవత్సరాలుగా మారుస్తూ ప్రభుత్వం తోనే మాట్లాడడం జరిగిందని, అనేకమైనటువంటి వాగ్దానాలు పూర్తి చేయడం కొరకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మరియు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడి పరిష్కరించడంలో ముందున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎంపీ అభ్యర్థిగడ్డం వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా నిర్వహించే ఈ మహాసభను నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు గడ్డం తిరుపతి యాదవ్, బ్రాంచ్ సెక్రటరీ సమ్మయ్య, ఆఫీస్ సెక్రటరీ డి మంగయ్య, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పీవీ గౌడ్, పిట్ కార్యదర్శులు వెంకటస్వామి, రామిల్ల మనోహర్, నరసింహ చారి, నాయకులు రాజకుమార్, బుచ్చయ్య,ఎండి జుబేర్ మరియు సర్వర్ పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర కల్యాణ బ్రహ్మోత్సవాలు



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం సెంటనరీ కాలనీ లోని కోదండ రామాలయంలో ఈ నెల 13 నుండి జరుగుతున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా శుక్రవారం తో ముగిశాయి. శ్రీ రామనవమి నీ పురస్కరించకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు, దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అలాగే విశాఖ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గడ్డం సరోజన వివేక్ వెంకటస్వామి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ కృతజ్ఞతలుతెలిపారు.స్థానాచార్యులు జగన్నాథచార్యులు ఆలయ పూజారులు వేణు మనోహర చర్యలు, శ్యాం సుందర చార్యులు, ఆలయ కమిటీ చైర్మన్ వనమా రామచంద్ర రావు, వర్కింగ్ చైర్మన్ గంట వెంకట్ రమణారెడ్డి, కార్యదర్శి ముప్పిడి రవీందర్, వైస్ చైర్మన్ కాటం సత్యం, తిప్పర్తి రవీందర్ రెడ్డి, కోరుకొప్పుల తులసి రామ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ వేగోలపు సత్యనారాయణ గౌడ్,ఎం ఆర్ సి రెడ్డి, కోట రవీందర్ రెడ్డి ,యూనియన్ ప్రతినిధులు,మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హమాలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన శ్రీ మాల



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** చిన్నకల్వల సింగిల్ విండో పరిధి లోని పి ఆర్ సి రెబ్బల్ దేవ్ పల్లి లో జిల్లా సహకార అధికారి శ్రీ మాల శుక్రవారం బుక్స్ పరిశీలించి తగు సూచనలు చేశారు, అనంతరం ఎండ తీవ్రత చాలా ఉన్నందున తగు సూచనలు తెలియజేసి రైతు సోదరులకు హమాలీలకు ,మజ్జిగ పంపిణీ చేసినారు.ఈ కార్యక్రమంలో ఎన్ వెంకటేశ్వర్లు ఆఫీస్ సూపరిండెంట్, సంఘ కార్యదర్శి వల్ల కొండ రమేష్, రైతు సోదరులు, సంఘ సిబ్బంది ,హామలీలు ఉన్నారు.

## పాము కాటుతో ఎద్దు మృతి



**ప్రజాపక్షం/రామగిరి :** రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రైతు మాటేటి పర్వతాలు కు చెందిన ఎద్దు శుక్రవారం పొలం వద్ద పాము కాటుకు గురైంది.పాముకాటు కు గురైన విషయాన్ని స్థానిక పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ తెలియజేయగా వెంటనే స్పందించిన ఆయన తన సిబ్బందితో కలసి వైద్యం అందించారు. అప్పటికే ఎద్దు పరిస్థితి విషం మించడంతో మృతి చెందింది.సుమారు అరవై వేల విలువ గల ఎద్దు మృతి చెందడం పట్ల రైతు మాటేటి పర్వతాలు ఆవేదన చెందికన్నీరుపెట్టుకున్నారు.సన్నకారు రైతు అయిన మాటేటి పర్వతాలు ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నాయకులు ,ప్రజలు కోరుతున్నారు.

## తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/ముత్తారంః** గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఈఓ కే. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ముత్తారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.మండల వ్యాప్తంగా గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య ఎదురైనట్టయితే అధికారులకు సమాచారం అందితే వెంటనే క్షేత్ర స్థాయి పరిశీలించి, నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉపాధి హామీ కూలీలు వేసవి దృష్ట్యా తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పనులు నిర్వర్తించేలా సూచనలు చేయాలని అధికారులకు సూచించారు. కాగా ఎంపీడీవో లలిత , ఎంపీఓ వేణుమాధవ్ తోపాటు కార్యాలయం సిబ్బంది సీఈవో నరేందర్ రెడ్డి ని శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశ కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, ఎంపిఓ వేణు మాధవ్, దయామణి, సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వద్దు



**ప్రజాపక్షం/ముత్తారం :** పల్లె ప్రకృతి వనంలోని మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వద్దు అని డి ఎల్ పి ఓ వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లాముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామాన్ని డిఎల్పిఓ వేణుగోపాల్ శుక్రవారం సందర్శించి, గ్రామంలోని పల్లె ప్రకృతి వనంలోని మొక్కల సంరక్షణపై మండల అధికారులకు పలు సూచనలు చేశారు. పల్లె ప్రకృతి వనం నిర్వహణలో నిర్లక్ష్యం తగదని, గ్రామస్తులకు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా పల్లె ప్రకృతి వనాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని, పలు రకాల మొక్కలను ఈ పల్లె ప్రకృతి వనంలో పెంచాలని సూచనలు చేశారు.అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం వహించవద్దని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్యం లోపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లలిత, ఎంపిఓ బైరి వేణు మాధవ్, గ్రామ కార్యదర్శి రాకేష్ పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ స్వామి ఆలయం,గురుకుల కళాశాల ప్రారంభం

**ప్రజాపక్షం/కడెం:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన అల్లంపల్లి గ్రామంలో శ్రీ సీతారామ స్వామి వారి ఆలయం,జియర్ గురుకులంలోని జునియర్ కళాశాలను త్రిదండి చిన్న జీయర్ స్వామి వారు శుక్రవారం మధ్యాహ్నం ప్రారంభించారు.ఈ సందర్భంగా సీతారామ స్వామి వారి ఆలయంలో చిన్న జీయర్ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్ధ గోష్టి ప్రసాదాలను అందజేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి తర్వాత ఉన్నత చదువులు చదవాలని ఇంటర్ కళాశాలను ప్రారంభించామన్నారు.అల్లంపల్లి గ్రామంలో స్థానిక నాయకులు భక్తుల కోరిక మేరకు సీతారామ స్వామి వారి ఆలయం నిర్మించినట్లు తెలిపారు.ఆలయ నిర్మాణంలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ప్రపంచానికి ఆదర్శంగ నిలవాలని ఆకాంక్షించారు.అనంతరం ట్రాస్మ యూనియన్ నాయకులతో సమావేశం



నిర్వహించి విద్యార్థులకు సబ్జెక్టులతో పాటుగా వ్యక్తిగత విలువలు నేర్పించాలని ట్రాస్మా నాయకులను కోరారు.ఈ వేడుకలకు హాజరైన భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాల్లో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్,అశ్వరావ్ పేట్ ఎమ్మెల్యే ఆది నారాయణ,ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ పలువురు వివిధ మండలాల నాయకులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## భర్త వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ప్రతినిధిః** ఆసిఫాబాద్ మండలం అంకుశపూర్ గ్రామానికి చెందిన మేంగ్రే గౌరీబాయి (36) అను మహిళ తన భర్త తిరుపతి గత కొన్ని రోజుల నుండి వేధింపులకు గురి చేస్తూ గురువారం గొంతు పిసికి కడుపులో తన్నాడని ఆ వేధింపులు తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసింది. వివాహిత పురుగుల మందు తాగిన విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసిఫాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అక్కడి నుండి కాగజ్ నగర్ లోని షణ్ముఖ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల మాక్స్ కేర్ ఆస్పత్రి తరలించగా నిన్నటి రాత్రి 9 గంటలకు చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలు తల్లి పుంజుబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతురాలి భర్త ఆయన మింగే తిరుపతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## సేవా భావంతో విద్యను అందించాలి....




**ప్రజాపక్షం/కుంటాలః** అన్ని దానాల కన్న విద్య దానం గొప్పదని, విద్యను సేవ భావంతో అందించాలని పలువురు వక్తలు అన్నారు. మండల కేంద్రంలో ని సృజన విద్య నిలయంలో చదువుతూ నవోదయ,సైనిక్ పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాల నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో 80 నవోదయ సీట్లకు గాను 29 సీట్లకు కుంటాల సృజన పఠశాల విద్యార్థులు ఎంపిక కావడం మండలానికే గర్వకారణమని అన్నారు. సైనిక్ లో 8 సీట్లు,రాగ తుదిజాబితా వరకు మరో పది సీట్లు వస్తాయని పాఠశాల కరస్పాండెంట్ కొత్త కాపు గంగన్న అన్నారు. ఎలాంటి ప్రచార ఆర్భాటాలు,లేకుండా మారుమూల కుంటాలలో సేవ భావంతో క్రమశిక్షణ తో కూడిన విద్యాను అందిస్తూ ఉత్తమ ఫలితాలు సాధిస్తూన్న గంగన్న సార్‌ను పలువురు అభినందించారు. ఎంపికైన విద్యార్థుల ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఈ.ఓ ముత్యం, ఎంపీడీఓ రహీం, ఎస్.ఐ రజినీ కాంత్, పేరెంట్స్ కమిటీ ప్రెసిడెంట్ సబ్బిడి. రాకేష్, పోషకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న తోటి విద్యార్థులు..



**ప్రజాపక్షం/లోకేశ్వరంః** మండల కేంద్రంలోని హరిజనవాడకు చెందిన పోతరాజు ప్రశాంత్ మద్యానికి బానిసై గత నెల 26న వైస్ షాప్ ఆవరణలో అనుమానస్పదంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 20072008 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి తోటి విద్యార్థులు తన చిన్ననాటి మిత్రుడు మృతి పల్ల విచారం వ్యక్తం చేస్తూ స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని దృఢ సంకల్పంతో తలో కొంత డబ్బులు జమ చేసి రవి, సురేష్, సునీల్, గోపి, హజార్, రమేష్ కలిసి కుల పెద్దలు శంకర్, లక్ష్మ ణ్‌ల ఆధ్వర్యంలో ప్రశాంత్ కుటుంబ సభ్యులకు 30,500 రూపాయలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

## కాంగ్రెస్ బలపర్చండి..మాజీ ఎంఎల్ఎ



**ప్రజాపక్షం/ముథోల్ః** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను బలపర్చి అభివృద్ధిలో పాలు పంచుకోవాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే కోరారు.శుక్రవారం నియోజకవర్గం లో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ గూటిన చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో వచ్చిన నాటి నుండి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధిపై దృష్టి సారించిందని పేర్కొన్నారు.ముఖ్యంగా మహిళాభివృద్ధికి పెద్దపీట వేస్తూ పథకాలను అందిస్తోందన్నారు.ఉచితంగా బస్సు ప్రయాణం,500 రూపాయలకే గ్యాస్ సిలెండర్,వృద్ధులకు,వితంతువులకు పెన్షన్ లతో పాటు,మహిళా సంఘ సభ్యులకు వడ్డీలేని రుణాలను అందిస్తోందని వివరించారు. రైతు రుణమాఫీని సైతం చేయనున్నదని ఇతర పార్టీల నాయకులు చెప్తున్న బూటకపు మాటలు నమ్మొద్దని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తప్పక అమలు చేస్తుందన్నారు.రాష్ట్రం,దేశం మరింత అభివృద్ధి జరగాలంటే అది కాంగ్రెస్ తోనే సాధ్యమని ప్రజలు గుర్తించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఇంచార్జి శంకర్ చంద్రే,అట్టల్ దేవిదాస్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లాభార్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమ క్యాలెండర్ కరపత్రాల పంపిణీ



**ప్రజాపక్షం/లోకేశ్వరంః** మండలంలోని జోహార్ పూర్,అబ్దుల్లాపూర్ గ్రామాలలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి లాభార్తి సంపర్క్ అభియాన్ లో భాగంగా బిజెపి నాయకులు పోలింగ్ బూత్ అధ్యక్షులు లక్ష్మ ణ్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దడిగే భోజన్న,అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్,బిజెపి నాయకులు ఉపాధి హామీ కూలీలతో లాబర్తి సంపర్క్ జన సంపర్క్ అభియాన్ క్యాలెండర్ మరియు కరపత్రాలను పంపిణీ చేసి కేంద్ర ప్రభుత్వ పథకాలు నరేంద్ర మోడీ నాయకత్వం గురించి మరిన్నీ బీజేపీ పథకాల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండల ప్రధాన కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.

## గత పాలకుల నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు



**ప్రజాపక్షం/మంథని:** పదేళ్ల పాటు మంథనిని పాలించిన గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే మంథని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రు రమాసురేష్‌రెడ్డి అన్నారు. వార్డు సందర్శనలోబాగంగా శుక్రవారం మంథని మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వీధుల్లో పర్యటిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు నివసించే అంబేద్కర్ నగర్ అభివృద్ధి పట్ల గత పాలకులకు పట్టింపు లేదని, పారిశుద్ధ్య నిర్వహణ లోపించి అస్తవ్యస్తంగా మారిందని ఆమె వాపోయారు. రెండు రోజుల్లో డ్రైనేజీలను శుభ్రం చేయిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణ చేయించి పరిశుభ్రంగా ఉంచుతామని ఆమె కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ఆమె వెంట నాయకులు సింగారపు కిష్టయ్య,బండారి వర ప్రసాద్‌తో పాటు వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/కడెంః** లింగపూర్ ఉన్నత పాఠశాలలో బయాలజీ విద్యా వాలంటీర్ గా పనిచేస్తున్న మంద కావ్య వాళ్ళ నాన్న మంద పోశెట్టి ఇటీవల మరణించారు.నిరుపేద కుటుంబం,ఆర్థిక ఇబ్బందులు తెలుసుకొని ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కలిసి 14000 రూపాయల ఆర్ధిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కె.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## హోమియో వైద్యానికి ప్రజాదరణ

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు డాక్టర్ శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవలకు పెద్దపెల్లి జిల్లా మంథని, చెన్నూరు, గోదావరిఖని, బెజ్జాల, సి సి శ్రీ రాంపూర్, ముత్తారం మండలంలోని పలు గ్రామాల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ హోమియో వైద్యురాలు డాక్టర్ శ్రీవాణి ప్రజాపక్షం దిన పత్రిక విలేకరితో వారు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరించారు. ప్రభుత్వ హోమియో వైద్యశాలలో కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు, సంతానం సమస్యలు, కిడ్నీ రాళ్లు, అర్షమొలలు, కడుపు ఉబ్బరం తోపాటు పలు రకాల సమస్యలకు వైద్య సౌకర్యం కల్పిస్తున్నట్లు తమ వైద్య సేవలను ఇరు జిల్లాల ప్రజలు ఉపయోగించుకుంటున్నారని వైద్యురాలు శ్రీవారిని తెలిపారు. హోమియో మందులు వాడటం వలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని ఎలాంటి అపోహాలకు గురికాకుండా ప్రజలందరూ హోమియో వైద్య సేవలు వినియోగించుకోవాలని వైద్యురాలు కోరారు. కాగా శుక్రవారం మంథని గ్రామానికి చెందిన పలువురు మహిళలు అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ హోమియో ఆసుపత్రికి వచ్చి ప్రతి నెల వైద్య సేవలు పొందడం జరుగుతుందని శ్రీవాణి తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి అపోహలకు గురికాకుండా హోమియో వైద్య సేవలు పొందాలని డాక్టర్ శ్రీవాణి కోరారు. ఈ కార్యక్రమంలో సబర్డినేటర్ కృష్ణమూర్తి తో పాటు సిబ్బంది ఉన్నారు.

## నూతన నవగ్రహా ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/లోకేశ్వరంః** మండలంలోని కనకాపూర్ గ్రామంలోని హనుమాన్ దీక్ష సేవాసమితి ఆధ్వర్యంలో,గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతన నవగ్రహా ప్రతిష్టాపన మహోత్సవం ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ చేతుల మీదుగా నవగ్రహా ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి హిందువు పూజా కార్యక్రమాలతో పాటు మన సంస్కృతిని కాపాడాలని తమ పిల్లలని చక్కగా తీర్చిదిద్దాలని సంస్కృతితో సంప్రదాయాలు క్రమశిక్షణలు అలవాట్లు నేర్పాలని హిందూ ధర్మాన్ని కాపాడాలని తెలియజేశారు.అలాగే హనుమాన్ దీక్ష సేవా సమితి గ్రామస్తులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేదా పండితులు ఉజ్జయిని మహారాజ్ శ్రీశ్రీ బాల యోగి శ్రీనివాస్ గ్రామస్తులు,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన



**ప్రజాపక్షం/మంథని:** మంథని మండలం నాగారం గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ఆధ్వర్యంలో ఓటు హక్కుప్రాధాన్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోకళా బృందం సభ్యులు తమ ఆటాపాటలతో అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఓటు హక్కు ప్రాధాన్యత,పరిసరాల పరిశుభ్రత, బేటీ బచావో బేటీ పడావో అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్నగౌడ్, బుర్ర శంకర్‌గౌడ్, సలేంద్ర రాజన్న,దీకొండ శ్రావణ్, జిన్న రమ కన్నూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.